# జీవశాస్త్ర బోధన - లక్ష్యాలు

1. విద్యార్థుల్లో ప్రవర్తనా మార్పులు తీసుకు రావడానికి దోహదపడేది?

జ. ఉద్దేశ్యం

2. విద్యార్థులకు పాఠం బోధించడం ద్వారా పెంపొందించే విలువ?

జ. లక్ష్యం

3. విద్యార్థుల్లో జరిగే ప్రవర్తనా మార్పులను సూచించేది?

జ. స్పష్టీకరణ

4. ఓ గమ్యం నుంచి అనేక ఉద్దేశ్యాలు, ఓ ఉద్దేశం నుంచి అనేక లక్ష్యాలు ఆవిర్భవిస్తాయని విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల హేండ్‌బుక్‌లో ప్రచురించింది?

జ. యునెస్కో వారు

5. ఉద్దేశాలు, లక్ష్యాలకు ఉన్న సంబంధం ఓ గొలుసు రూపంలో ఉంటుందని తెలిపింది?

జ. ప్రొఫెసర్ రిచార్డ్ వైట్ ఫీల్డ్

6. గమ్యాలు, ఉద్దేశాలు దీర్ఘకాలికమై ఎక్కువ పరిధి కలిగి మొత్తం విద్యా కార్యక్రమానికి సంబంధించిన సూచనలిస్తాయి. కాబట్టి వీటినేమంటారు.

జ. సాధారణ లక్ష్యాలు

7. కేవలం ఓ విషయం, తరగతికి సంబంధించి ఉండక బహు విశాల పరిధితో ఉండేవి?

జ. సాధారణ లక్ష్యాలు

8. జీవశాస్త్రం పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడం అనేది ఏ లక్ష్యాలకు సంబంధించింది?

జ. సాధారణ లక్ష్యాలు

9. సాధారణ లక్ష్యాల నుంచి ఉద్భవించేవి?

జ. స్పష్టీకరణాలు లేదా ప్రవర్తనా లక్ష్యాలు

10. ఓ పాఠంలో గాని, యూనిట్‌లో గాని సాధించే లక్ష్యాలు?

జ. స్పష్టీకరణాలు

SAKSHI

11. సమస్యా పరిష్కార మార్గాలను అన్వేషించడం అనేది ఏ లక్ష్యాలకు చెందింది?

జ. సాధారణ లక్ష్యాలు

12. పాఠశాల పరిధిలో ఉండే లక్ష్యాలు?

జ. సాధారణ లక్ష్యాలు

13. ప్రతి సబ్జెక్టుకు వేర్వేరుగా ఉండే లక్ష్యాలు?

జ. సాధారణ లక్ష్యాలు

14. పరిధి తక్కువ, చిన్నగా ఉండడం వల్ల తరగతిలో ఉపాధ్యాయుడికి అర్థవంతంగా ఉండే లక్ష్యాలు?

జ. సాధారణ లక్ష్యాలు

15. ఎక్కువ పరిధి విశాలత కలిగి, ఎప్పటికోగాని సాధించలేని లక్ష్యాలు?

జ. దీర్ఘకాలిక లక్ష్యాలు, ఉద్దేశాలు

16. తక్కువ కాల పరిధిలో సాధించేవిగా ఉండాలి అనే లక్షణం దేనికి సంబంధించింది?

జ. లక్ష్యాలు

17. విద్యార్థి ప్రవర్తనలో ఎలాంటి మార్పు ఆశిస్తాం అనేది ప్రవర్తనా లక్ష్యం ద్వారా సూచించేవి?

జ. స్పష్టీకరణలు

18. ఏ గ్రంథంలో జీవశాస్త్రానికి సంబంధించిన 38 సాధారణీకరణాలను ప్రకటించారు?

జ. నేషనల్ సొసైటీ ఆఫ్ ది స్టడీస్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రచురించిన 31వ వార్షిక గ్రంథం

19. 1956లో విద్యాలక్ష్యాల వర్గీకరణ చేసిన ప్రముఖ శాస్త్రవేత్త?

జ. బెంజిమన్ యస్ బ్లూమ్

20. బెంజిమన్ యస్.బ్లూమ్ విద్యాలక్ష్యాల గురించి ప్రచురించిన పుస్తకం?

జ. బ్లూమ్స్ టాక్సానమీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఆబ్జెక్టివ్స్

21. బ్లూమ్స్ విద్యాలక్ష్యాలను ఎన్ని రంగాలుగా విభజించారు? అవి ఏవి?

జ. 1) సంజ్ఞాన లేదా జ్ఞానాత్మక రంగం 2) భావావేశ రంగం 3) మానసిక చలనాత్మక రంగం

22. జ్ఞానాత్మక రంగాన్ని వివరించింది?

జ. బెంజిమన్ ఎస్. బ్లూమ్

23. మానసిక ప్రవృత్తికి సంబంధించింది?

జ. జ్ఞానం

24. మెదడుకు సంబంధించి ఓ వ్యక్తి మానసిక సామర్థ్యాలకు నిదర్శనమయ్యేది?

జ. జ్ఞానాత్మక రంగం

25. బ్లూమ్ జ్ఞానరంగాన్ని విడగొట్టిన అంశాలు?

జ. 1) జ్ఞానం, 2) అవగాహన, 3) అన్వయం, 4) సంశ్లేషణ, 5) విశ్లేషణ, 6) మూల్యాంకనం.

26. జ్ఞానాత్మక రంగంలో సరళమైన, సులువైన, ముఖ్యమైన లక్షణం?

జ. పరిజ్ఞానం

27. మెదడులో దాచిన విషయాన్ని అవసరమైనపుడు గుర్తుకుతెచ్చుకోవడం, గుర్తించడం అనేవి దేనిలో ఇమిడి ఉన్న అంశాలు?

జ. పరిజ్ఞానం

28. అవగాహన లేదా అవబోధనలోని సోపానాలు?

జ. 1) అనువాదం 2) అర్థ వివరణ 3) బహిర్వేశనం

29. మెదడులో ఉన్న సత్యాలను, భావాలను విశదీకరిస్తారు అనే లక్షణం ఏ సోపానం లక్షణం?

జ. అనువాదం

30. గ్రాపులను సేకరించిన విషయాలను విశదీకరించడం ఏ సోపానం లక్షణం?

జ. అర్థ వివరణ

31. నిర్వచనాలలోని తప్పులను, బొమ్మలలోని తప్పులను గుర్తించగలగడం ఏ సోపానం?

జ. అర్థ వివరణ

32. తనవద్ద ఉన్న విషయం ఆధారంగా ముందు జరగబోయే దానిని గురించి ఊహించడం దేని లక్షణం?

జ. బహిర్వేశనం

33. విద్యార్థి సంగ్రహించిన జ్ఞానాన్ని పొందిన అవగాహనను, కొత్త పరిస్థితుల్లో కొత్త విధంగా ఉపయోగించడాన్ని ఏమంటారు?

జ. అన్వయం

34. ఏ దశలో విద్యార్థి విషయ స్థిరీకరణాలను స్వతంత్రంగా రూపొందించుకోగలడు?

జ. అన్వయం

35. ఓ విషయాన్ని చిన్న, చిన్న భాగాలుగా విడగొట్టడాన్ని ఏమంటారు?

జ. విశ్లేషణ

36. చిన్న, చిన్న భాగాలను ఓ పద్ధతిలో కలిపి వస్తువు లేదా విధానంగా రూపొందించడమే?

జ. సంశ్లేషణ

37. అభిప్రాయాలు, విలువలు, సమాధానాలు, పద్ధతులు వంటి వాటిని బట్టి నిర్ణయాలు జరిగే లక్ష్యం?

జ. మూల్యాంకనం

38. దేనిలో సంగ్రహించిన, సంశ్లేషించిన ఆధారాలను బట్టి నిర్ణయించి తీర్పు చెప్తారు?

జ. మూల్యాంకనం

39. మంచి, చెడులు; ఉత్తమ అధమాల తేడాలు గుర్తించేది?

జ. మూల్యాంకనం

40. వ్యక్తి ఏమి చేయగలడో వివరించే రంగం?

జ. జ్ఞానాత్మక రంగం

41. వ్యక్తి ఏమి చేస్తాడో వివరించే రంగం?

జ. భావావేశ రంగం

42. భావావేశ రంగాన్ని వివరించింది?

జ. డేవిడ్. ఆర్. క్రాత్‌వాల్

43. ఏ రంగానికి సంబంధించిన లక్ష్యాలను హృదయానికి సంబంధించినవిగా చెప్పవచ్చు?

జ. భావావేశ రంగం

44. విలువలు, వైఖరులు, అభిరుచులు, వ్యక్తిత్వం మొదలైన అంశాలు ఇమిడి ఉన్న రంగం?

జ. భావావేశ రంగం

45. తగిన నికషలు, పద్ధతులు లేకపోవడం వల్ల వెనకబడిన రంగం?

జ. భావావేశ రంగం

SAKSHI

46. భావావేశ రంగంలోని అంశాలు?

జ. 1) గ్రహించుట 2) ప్రతిస్పందించుట 3) విలువ కట్టుట 4) వ్యవస్థాపనం 5) శీలస్థాపనం

47. జీవశాస్త్రానికి సంబంధించిన వేర్వేరు మూలాధారాలను గురించి అవగాహన ఉండి ఏది ఏక్కడ ఉంది, ఎక్కడ దొరుకుతుంది అనే అంశం దేని పరిధిలో వస్తుంది?

జ. గ్రహించడం

48. గ్రహించిన జ్ఞానాన్ని వ్యక్తీకరించడానికి అంగీకరించడాన్ని ఏమంటారు?

జ. ప్రతిస్పందించడం

49. జీవశాస్త్రానికి సంబంధించిన అంశాలను తెలుసుకోవడానికి సన్నద్ధమవ్వడాన్ని ఏమంటారు?

జ. ప్రతిస్పందించడం

50. విద్యార్థి ఓ పని ఇష్టపడి చేయడం, చేసిన పని ద్వారా కొంత తృప్తి కలిగి ఉండడం అనేది?

జ. ప్రతిస్పందించడం

51. ఆదర్శాలను, విలువలను ఆచరణలో పెట్టడానికి తగిన కృషి చేయడం ద్వారా అభివృద్ధి చెందేది?

జ. విలువ కట్టడం

52. మదింపు వ్యవస్థ అని దేనినంటారు?

జ. వ్యవస్థాపనం

53. వ్యక్తి తాను కట్టుబడి ఉన్న విలువలకు, ఆదర్శాలకు మధ్య పరస్పర సంబంధాలను మదింపు చేయగలగడమే?

జ. వ్యవస్థాపనం

54. జ్ఞాన రంగంలోని ఏ అంశాల ఆధారంగా వైషమ్యాలను పరిష్కరించుకోవచ్చు?

జ. విశ్లేషణ, సంశ్లేషణ

55. విలువలు, అభిప్రాయాలు, విశ్వాసాలు సరైన రీతిలో పెంపొందించడం ద్వారా జరిగేది?

జ. శీలస్థాపన

56. మానసిక చలనాత్మక రంగం గురించి కృషి చేసింది?

జ. ఎలిజబెత్ సింప్సన్, ఆర్.హెచ్. దావే

57. ఏ రంగాన్ని మెదడు, కండరాలకు సంబంధించిందిగా పేర్కొంటారు?

జ. మానసిక, చలనాత్మక రంగం

58. మానసిక చలనాత్మక రంగంలోని స్థాయిలు?

జ. 1) అనుకరణ 2) హస్తలాఘవం 3) సున్నితత్వం 4) సమన్వయం 5) స్వాభావీకరణం

59. నైపుణ్యాలను సాధించడానికి మొదటి మెట్టు?

జ. అనుకరణ

60. విద్యార్థి చూసిన, విన్న దానిని పదే పదే తిరిగి చేయాలనుకోవడాన్ని ఏమంటారు?

జ. అనుకరణ

61. అనుకరణను ఓ పద్ధతి ప్రకారం జాగ్రత్తగా ఉపయోగించడం, నేర్చుకోవడం తనకిష్టమైన రీతిలో చేయడానికి కృషి చేయడం వల్ల పెంపొందేది?

జ. హస్తలాఘవం

62. నేర్చుకున్న అంశాల్లో దేనిని పెంపొందించుకోవడం ద్వారా నియంత్రించుకోలేని అంశాలను అదుపులోకి తెచ్చుకుంటారు?

జ. సునిశితత్వం

63. ప్రయోగాలు చేసేటప్పుడు కావాల్సిన జాగ్రత్తలు పాటించి, ఫలితాలు ఖచ్చితంగా రావడానికి కావాల్సింది?

జ. సునిశితత్వం

64. చెప్పే మాటకు, అంగ ప్రదర్శనకు, చర్యకు-చర్యకు మధ్య సంబంధాన్ని దేని ద్వారా సాధిస్తారు?

జ. సమన్వయం

65. కంఠస్థం చేసి అప్పగించినట్లుగాక, నాటకాలలో వలె అసహజంగా కాక, సహజ సిద్ధంగా ఉండేలా పనులు చేయడం వల్ల పెంపొందేది?

జ. సమన్వయం

66. దేని ద్వారా నేర్చుకున్న విషయాలు, నిత్య జీవితంలో భాగంగా మారి కొత్త సందర్భంలో అన్వయించుకోగలుగుతారు?

జ. సహజీకరణ

67. సులభంగా, సహజంగా, అనాలోచితంగా, అతి తక్కువ ప్రయాసతో చేయడాన్ని ఏమంటారు?

జ. సహజీకరణ

68. లక్ష్యసాధన, ప్రదర్శన ఏ రంగం ద్వారా మాత్రమే ప్రదర్శిస్తారు?

జ. మానసిక చలనాత్మక రంగం

69. బ్లూమ్స్ వర్గీకరణకు సరైన ప్రత్యామ్నాయ వర్గీకరణ నేటికీ రూపొందించలేదనేది ఎవరి వాదన?

జ. Ornell

70. భావావేశ రంగాల ద్వారా విద్యార్థుల్లో ఎలాంటి మార్పు జరగాలని ఆశిస్తాం?

జ. సాంఘికీకరణ

71. విద్యార్థి జీవశాస్త్రానికి సంబంధించిన పదాలు, భావనల గురించి తెలుసుకోవడం ఏ లక్షణానికి చెందింది?

జ. జ్ఞానం

72. జీవశాస్త్ర పదాలను, భావాలను, యదార్థాలను, సూత్రాలను, నిర్వచనాలను జ్ఞప్తికి తెచ్చుకోవడం దేనికి చెందింది?

జ. స్మృష్టీకరణ

73. జీవశాస్త్ర సిద్ధాంతాలకు, భావనలకు, పారిభాషిక పదాలకు, పద్ధతులకు అర్థ వివరణ ఇవ్వడమనేది ఏ లక్షణానికి చెందింది?

జ. అవగాహన

74. ఉన్న గ్రాఫులను, సేకరించిన విషయాలను బట్టి వాతావరణ పరిస్థితిని బహిర్గీశనం చేస్తాడు అనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి చెందింది?

జ. అవగాహన

75. జీవశాస్త్ర సంబంధిత పదాలను, గుర్తులను, పట్టికలను, పుష్ప క్రమ సూత్రాలను, దంత సూత్రాన్ని, మాటల నుంచి సూత్రంలోకి అనువదిస్తాడు అనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి సంబంధించింది?

జ. అవగాహన

76. విద్యార్థి తాను నేర్చుకున్న జ్ఞానాన్ని, పొందిన అవగాహనను, పరిచయం లేని కొత్త పరిస్థితులకు అన్వయించడం అనేది ఏ లక్ష్యానికి చెందింది?

జ. వినియోగం

77. కారణానికి, ఫలితానికి మధ్య పరస్పర సంబంధాన్ని ఏర్పరుచుకోగలిగే స్పష్టీకరణ ఏ లక్ష్యానిది?

జ. వినియోగం

78. జీవశాస్త్ర దృగ్విషయాలకు ఉన్న కారణాలు తెలియచేయడం ఏ లక్ష్యం?

జ. వినియోగం

79. చిత్రంలో భాగాలు క్రమబద్ధంగా చిత్రించి, భాగాలను గుర్తిస్తారనే స్పష్టీకరణ ఏ లక్ష్యానిది?

జ. నైపుణ్యం

80. అసంపూర్ణ చిత్రాలను పూర్తి చేయగలగడం ద్వారా పెంపొందే లక్ష్యం?

జ. నైపుణ్యం

81. విద్యార్థి శాస్త్రీయ పరికరాలను ప్రయోగానికి ముందు, తర్వాత జాగ్రత్తగా శుభ్రపరచగలడనే స్పష్టీకరణ ఏ లక్ష్యానిది?

జ. హస్తలాఘవ నైపుణ్యం

82. వీలైనంత వరకు ప్రత్యామ్నాయ పరికరాలను తయారు చేయగలరనే స్పష్టీకరణ ఏ లక్ష్యంలోనిది?

జ. హస్తలాఘవ నైపుణ్యం

83. పరికరాలు, నిర్మాణాలు, భాగాలు ఖచ్చితంగా వివేచన చేయగలడనే స్పష్టీకరణ ఏ లక్ష్యంలోనిది?

జ. పరిశీలన

84. పరికరాల అమరిక, నిర్మాణంలోని తేడాలను, దోషాలను కనుక్కనే స్పష్టీకరణ ఏ లక్ష్యంలోనిది?

జ. పరిశీలన

85. తాను చేసిన, చూసిన, తెలుసుకున్న విషయాలను క్రమబద్ధంగా తిరిగి చెప్పగలరనేది ఏ లక్ష్యానిది?

జ. నివేచనా నైపుణ్యం

86. సాక్ష్యాల ఆధారంగా ఓ విషయాన్ని సూక్ష్మీకరిస్తారనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి సంబంధించింది?

జ. నివేచనా నైపుణ్యం

87. తాను చూసినవి, తెలుసుకున్నవి వివరించేటప్పుడు సరైన సాంకేతిక పదజాలాన్ని ఉపయోగిస్తారనే స్పష్టీకరణ ఏ లక్ష్యంలోనిది?

జ. నివేచనా నైపుణ్యం

88. విద్యార్థి కొత్త కొత్త విషయాలను, జీవరాశులు పరస్పరాధారాలను కుతూహలంగా తెలుసుకుంటారనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి చెందింది?

జ. అభినందన

89. విద్యార్థి జీవ పరిణామ సిద్ధాంతాల్లో అంతరంగిక సంబంధిత విషయాలను గుర్తించి ప్రశంసించడం అనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి సంబంధించింది?

జ. అభినందన

90. విద్యార్థి శాస్త్రీయ జ్ఞానంలో, ప్రకృతి పట్ల, జీవశాస్త్రాన్ని మానవాళి ఉపయోగించే రీతుల పట్ల ఆసక్తిని కనబరుస్తారు అనేది ఏ లక్ష్యానికి చెందింది?

జ. అభిరుచి

91. బడితోట, మ్యూజియం, అక్వేరియంపై శ్రద్ధ చూపుతారనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి చెందింది?

జ. అభిరుచి

92. విద్యార్థి నిదర్శనాలు ఉన్న సంఖ్యలను మాత్రమే ఒప్పుకుంటారనే స్పష్టీకరణ ఏ లక్ష్యంలోనిది?

జ. శాస్త్రీయ దృక్పథం

93. విద్యార్థి సరైన సాక్ష్యాధారాలతోనే ఓ నిర్ణయానికి వస్తాడనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి చెందింది?

జ. శాస్త్రీయ దృక్పథం

94. విద్యార్థిలో సంపూర్ణ మూర్తిమత్వం పెంపొందించాలంటే ప్రధానాంశం?

జ. లక్ష్య సూత్రీకరణ

95. అభ్యాసనానికి, ఉపాధ్యాయుడు ప్రవేశపెట్టిన విషయానికి మధ్య పరస్పర చర్యనేమంటారు?

జ. అభ్యసనానుభవం

96. లక్ష్యసాధన కోసం ఉపాధ్యాయుడు ఏర్పాటు చేసిన కృత్య సమూహాన్నేమంటారు?

జ. అభ్యసనానుభవం

97. అభ్యసన కృత్యాల వల్ల పొందే అవగాహన, పరిశీలన, భావన, అభినందన, ప్రాముఖ్యత వంటి ఫలితాలను ఏమంటారు?

జ. అభ్యసన అనుభవాలు

98. అభ్యాస కృత్యాలను తరగతిలోను, తరగతి బయట అందించడాన్ని ఏమంటారు?

జ. బోధన

99. విద్యార్థికి తాను నేర్చుకోవలసిన అంశానికి మధ్య ఉపాధ్యాయుడు కల్పించే సంబంధం?

జ. అభ్యసనానుభవం

100. అభ్యసన కృత్యాలను ఓ పద్ధతిలో వరుస క్రమంలో తయారు చేసి ప్రదర్శించడాన్ని ఏమంటారు?

జ. బోధన పద్ధతి

101. జ్ఞానేంద్రియాల ద్వారా పొందే అభ్యసనానుభవం ఏ రకానికి చెందింది?

జ. ప్రత్యక్ష అనుభవాలు

102. అనుభూతిని పొందే వ్యక్తికి, అనుభవాన్నిచ్చే పరిస్థితికి మధ్య ఎటువంటి మాధ్యమాలు లేకుండా తానే స్వయంగా, నేరుగా పొందే అనుభవాలను ఏమంటారు?

జ. ప్రత్యక్ష అనుభవం

103. ఎడ్గర్ డేల్ చెప్పిన అనుభవాల శంఖంలో ప్రథమ స్థానంలో శంఖం కింది భాగంలో పొందుపచిన అనుభవాలు?

జ. ప్రత్యక్ష అనుభవాలు

104. ప్రత్యక్ష అనుభవాలు కలిగించడానికి వీలులేని సందర్భంలో వీటి దగ్గరగా ఉన్న అనుభవాలు కలిగించే వాటిని ఏమంటారు?

జ. ప్రతినిధిత్వ అనుభవాలు

105. కీటకాలు తమ రెక్కలను కదిలించడం, చిరుతపులి పరుగెత్తడం అనేది దేనికి ఉదాహరణ?

జ. ప్రతినిధిత్వ అనుభవాలు

106. ఎటువంటి అనుభవాలను అందించడానికి సాంకేతిక ఉపకరణాలను ఉపయోగించాలి?

జ. ప్రతినిధిత్వ అనుభవాలు

107. ప్రత్యక్ష అనుభవానికి బదులుగా అటువంటి అనుభవం గురించి వినడం, చదవడం, చర్చించడం ద్వారా పొందే అనుభవాన్ని ఏమంటారు?

జ. పరోక్ష అనుభవం

108. క్లోనింగ్‌ను గురించి వినడం, చదవడం అనేది ఎటువంటి అనుభవం?

జ. పరోక్ష అనుభవం

109. విద్యార్థి స్పెసిమన్ సేకరించడం వల్ల ఎటువంటి అనుభవం పొందుతాడు?

జ. ప్రత్యక్ష అభ్యసనానుభవం

110. అభినందన నైపుణ్యం ఎటువంటి అనుభవాల వల్ల పెరుగుతుంది?

జ. పరోక్ష అభ్యసనానుభవం

111. సముద్రాలు, అరణ్యాలు, అంతరించిన జంతువుల గురించి తెలుసుకోవడం ఏ అభ్యసనానుభవాలకు ఉదాహరణలు?

జ. ప్రతినిధిత్వ అనుభవం

112. ఏ రంగంలో అన్ని జ్ఞానేంద్రియాలు ద్వారా సంగ్రహించిన స్పందన, ప్రతిస్పందన లేదా క్రియ, ప్రతి క్రియ ముఖ్య ద్వారాలు?

జ. మానసిక చలనాత్మక రంగం

113. లక్ష్యాలు రూపొందించేటపుడు గమనించాల్సిన మూలాలు?

జ. 1 విద్యార్థి అవసరాలు

2.సామాజిక అవసరాలు

3.లభించే వనరులు

4.పాఠ్యాంశ స్వభావం

5.విద్యా విధాన స్వభావం